TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**"టిఆర్‌సి–చర్చ–123**

**"హైద్రాబాద్ దక్కన్‌లో భిన్న సంస్కృతుల సమ్మేళనం"**

హైదరాబాద్, 24.05.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"హైద్రాబాద్ దక్కన్‌లో భిన్న సంస్కృతుల సమ్మేళనం"** అనే అంశంపై 123వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చలో శ్రీ బూర్గుల నర్సింగరావు, సోషల్ యాక్టివిస్ట్ మరియు హిస్టోరియన్, శ్రీ పాశం యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్, సయ్యద్ ఇనామ్ ఉర్ రహ్మాన్, వైస్ ప్రెసిడెంట్, స్పాట్ వక్తలుగా పాల్గొన్నారు.

హైద్రాబాద్ దక్కన్‌లో విభిన్న సంస్కృతుల సంగమంగా ఉన్నది. అనేక మతస్తులు ఇక్కడ కలసిపోయారు. మహ్మదీయులు, అసఫజాయిలు అనేక సం॥లు పరిపాలించినా పెద్దగా మత ఘర్షణలు జరగలేదు. భద్రాచలంలో సీతారాముల కళ్యాణం కొసం తలంబ్రాలు ఏ రాజులు పరిపాలించినా పంపించారు. మహ్మదీయ రాజుల రాజ్య పాలనలో మంచికోసం హిందూ దేవతలకు పూజలు చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. మహ్మద్‌ఫాతిమా, బి.పద్మగా మారిమది. హుస్సేన్‌లు అసన్న, ఉసన్నగా మారినారు. ఈ విధంగా అందరూ ఒక్కటై ఉండాలి.

కేంద్రంలో మోడీ గెలవడం, ఆంధ్రలో చంద్రబాబు గెలవడంలాంటి సమయంలో హైద్రాబాద్‌లో అల్లర్లు జరిగే సూచనలు వచ్చిన సందర్భంలో కెసిఆర్, అసదుద్దీన్ కలవడం మంచిదే. అది ధైర్యం ఇచ్చే ప్రక్రియే. ఒకరికొకరం మీకు మేం ఉన్నాం అనే మద్దతు ఎప్పుడూ ఉండాలి. ముఖ్యంగా భిన్న సంస్కృతుల సంగమంగా ఉన్న హైద్రాబాద్ వారసత్వ సంపదను, చారిత్రక కట్టడాలను కాపాడుకోవాలి. ఇరానీ హోటల్ హోటల్, సినిమా హాల్స్, ప్యాలెస్‌లు పోయాయి. వీటిని దర్గాలను పునరుద్దరించాలి. తోటలతో, చెరువులతో హైద్రాబాద్ మళ్ళీ పూర్వవ వైభవం రావాలి. అప్పుడు మాత్రమే దక్కన్ సంస్కృతిని కాపాడుకోగలం.

హైద్రాబాద్ దక్కన్‌లో ముస్లింలు, హిందువులుగానీ మిగతా మతస్తులుగానీ ప్రాంతం వాళ్ళు వేరుగా లేరు. అందరూ కలిసి ఐక్యంగా ఒక సంస్కృతిని నిర్మించుకున్నారు. కేవలం సీమాంధ్రులు మాత్రమే ఈ సంస్కృతిలో కలవకుండా హేళన చేశారు. మన హైద్రాబాద్ దక్కన్‌లొ మంచి సంస్కృతి ఉంది. ఈ సంస్కృతిపై మంచి సినిమాలు రావాలి. తుర్రేబాజ్ ఖాన్, రాంజీగోండు, బందగీ లాంటి వాళ్ళ జీవితాలను సినిమాలుగా తీయాలి. అమరవీరుల, పోరాటవీరుల చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలి. ఎందుకంటే ఈ ప్రాంత చరిత్రలో హిందూ ముస్లింల జీవన సంగమం మనకు కన్పిస్తుంది. రాజుల నుంచి మామూలు ప్రజల వరకూ ఎట్లా కలిసి ఉన్నారో తెలుస్తుంది. కాబట్టి గంగా జమున తెహజీబ్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే ప్రయత్నం జరగాలి. అప్పుడు మనం మళ్ళీ హైద్రాబాద్ దక్కన్ సంస్కృతిని పునరుద్ధరించవచ్చు.

ఈ కార్యక్రమంలో కొమ్మిడి నర్సింహారెడ్డి, పిట్టల శ్రీశైలం, తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ ఎం. వేదకుమార్, సిహెచ్ వెంకట రమణ, టంకశాల అశోక్, డిపి రెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, వై కృష్ణ, రహమాన్, సతీష్‌కుమార, ఎన్ రామాచారి, ఎమ్. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**టిఆర్‌సి**